నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కామారెడ్డి

శుక్రవారం 13 అక్టోబర్ 2023 | FRIDAY, OCTOBER 13, 2023 | KAMAREDDY | పేజీలు : 12 PAGES




కామారెడ్డిలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు



## బతుకమ్మ సంబురాలు

ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు గురువారం సందడిగా మారాయి. శుక్రవారం నుంచి సెలవులు ప్రకటించడంతో బడుల్లో గురువారమే బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి బతుకమ్మలు పేర్చి, పాటలు పాడుతూ సందడి చేశారు. అనంతరం స్థానిక చెరువులు, జలాశయాల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

లోపలి పేజీల్లో



4 లో..

పాఠశాల నుంచి ఇంటికి వెళ్లేందుకు లగేజీతో బస్టాండ్‌కు వెళ్తున్న విద్యార్థులు



## మంత్రి వేములకు మాతృ వియోగం

- చికిత్స పొందుతూ మంజుల కన్నుమూత
- నేడు వేల్పూర్‌లో అంత్యక్రియలు
- హాజరుకానున్న సీఎం

..వివరాలు 3లో

## దసరా సెలవులొచ్చాయ్

నేటి నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు దసరా సెలవులు ప్రకటించారు. ఈ నెల 13 నుంచి 25 వరకు సెలవులు ఇచ్చారు. దీంతో హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులు గురువారమే ఇళ్లకు చేరుకున్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో బస్సులు, బస్టాండ్లు కిక్కిరిశాయి. ప్రైవేట్ స్కూళ్లు సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# యువ ఓటర్లే కీలకం



వివరాలు IVలో

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో యువ ఓటర్లే కీలకం కానున్నారు. వారే అభ్యర్థుల గెలుపోటములను నిర్ణయించనున్నారు. యువజనులు ఎవరివైపు మొగ్గితే ఆ నాయకులే గెలుపుతీరాలకు చేరనున్నారు. కామారెడ్డి జిల్లాలో యువ ఓటర్ల సంఖ్యే అత్యధికంగా ఉంది. ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన తుది ఓటరు జాబితా ప్రకారం జిల్లాలో మొత్తం ఓటర్లు 6,61,163 మంది ఉండగా, అందులో యువజనులే సగానికి పైగా ఉన్నారు. 18 నుంచి 40 ఏండ్లలోపు వారి సంఖ్య 3,43,396 కావడం గమనార్హం. వీరే రాజకీయ నేతల తలరాతను తిరగ రాయనున్నారు. మరోవైపు, మహిళలు సైతం నిర్ణయాత్మక పాత్ర పోషించనున్నారు. జిల్లాలో పురుష ఓటర్ల (3,21,104) కన్నా మహిళా ఓటర్లే (3,40,022) ఎక్కువగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ఆయా పార్టీలు యువతతో పాటు మహిళలను ప్రసన్నం చేసుకోవడంపై దృష్టి సారించాయి. కీలకమైన మహిళలు, యువకుల మద్దతు తమకే అంటూ అన్ని పార్టీలు చెప్పుకుంటున్నా, బీఆర్ఎస్ పార్టీ అందరి కన్నా ముందున్నది. మరోవైపు, జిల్లాలో శతాధిక వృద్ధ ఓటర్ల సంఖ్య కూడా అధికంగానే ఉన్నది. వందేళ్లకు పైబడిన 312 మంది.. వచ్చే ఎన్నికల్లో తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు.

– కామారెడ్డి, అక్టోబర్ 12

- కామారెడ్డి జిల్లాలో యువజనులదే నిర్ణయాత్మక పాత్ర
- మొత్తం ఓటర్లలో సగం మంది వారే..
- 18-40 ఏండ్లలోపు వయస్సు వారు 3,43,396
- యువత, మహిళలు ఎటు మొగ్గితే ఆ పార్టీదే విజయం
- శతాధిక వృద్ధ ఓటర్ల సంఖ్య 312



## 4 నియోజకవర్గాలకు బీఆర్ఎస్ ఇన్‌చార్జీలు

- అర్బన్, బోధన్ బాధ్యతలు ఎమ్మెల్సీ కవితకు..
- కామారెడ్డికి విప్ గంప గోవర్ధన్, ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి, కేటీఆర్..
- ఎల్లారెడ్డి ఇన్‌చార్జీగా మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్

వివరాలు IVలో